మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు సాధిస్తాం..!

మోదీ హయాంలోనే వికసిత భారత్

20 నుంచి బస్సుయాత్ర

మాజీ ఎంపి, జాతీయ కార్యవర్గ సభ్యుడు జితేందర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి 370 ఎన్‌డిఎ కూటమి 400 స్థానాలు పక్కా వస్తాయని మాజీ ఎంపి బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు జితెందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జడ్చర్ల మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్ లో మాట్లాడారు. ప్రధానమంత్రి నరెంద్రమోడీ ఆధ్వర్యంలోనే రాబోయే రోజుల్లో భారతదేశం అభివృద్ధి చెందుతుందని చెప్పా రు. 543 ఎంపి స్థానాలను 174 క్లస్టర్లుగా విభజించామని ఈనెల 20 నుండి క్లస్టర్ల వారిగా బస్సుయాత్ర చేపడతామని తెలిపారు. ఈ యాత్రకు జాతీయ రాష్ట్రస్థాయి నేతలు నాయకత్వం వహిస్తారని తెలిపారు. బిజెపి కార్యకర్తలు ఈ బస్సు యాత్రను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాపోతుల శ్రీనివాస్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు సామల నాగరాజు, మండల అధ్యక్షుడు రమేష్‌జీ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కృష్ణయ్య, అసెంబ్లీ కన్వీనర్ పులమని నర్సింహులు, జిల్లా అధికార ప్రతినిధి సామల నర్సింలు, జిల్లా కార్యవర్గ సభ్యుడు మధు, ఎస్సీమోర్చా జిల్లా అధ్యక్షుడు కొంగలి శ్రీకంత్, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాహితీరెడ్డి, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాద, సీనియర్ నాయకులు సీతారాం, చువ్వనాగరాజ్, టౌన్ ప్రధాన కార్యదర్శి వెంకట్, మల్లేష్, ప్రశాంత్‌రెడ్డి, శేఖర్, కిట్టుచారి తదితరులు పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జితేందర్‌రెడ్డి

ఈవీఎంల మొదటి లెవెల్ తనిఖీ..

ఎస్‌ఎల్‌సి ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరుగుతున్న ఈవీఎం యంత్రాల మొదటిస్థాయి తనిఖీ ఎఫ్ ఎల్‌సి ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బిఎం.సంతోష్ మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరుగుతున్న ఎలక్ట్రానిక్ యంత్రాలకు మొదటి లెవల్ చెకింగ్ ను ఈ సందర్భంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, 826 ఈవీఎంలు బ్యాలెట్ యూనిట్స్, 769 కంట్రోల్ యూనిట్స్ 930 వివి ప్యాట్స్ మొదటి లెవల్ చెకింగ్ పూర్తి చేయడం జరిగిందని, ఈసీఐఎల్ ఇంజనీర్ల 7 మంది బృందం ఆధ్వర్యంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ పూర్తి అయిందని అన్నారు. ఎఫ్‌ఎల్‌సి ముగిసిన వెంటనే గుర్తింపుపొందిన రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు వీలుగా ర్యాండం పద్ధతిన మాక్‌పోల్ నిర్వహించడం జరిగిందని,పూర్తిపారదర్శకంగా వ్యవహరిస్తూ,నిబంధనలు తూ.చ తప్పకుండా పాటిస్తూ ఓటింగ్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. కలెక్టర్‌తో పాటు తహసిల్దార్‌లు వెంకటేశ్వర్లు , మంజుల, సిసెక్షన్ సూపరింటెండెంట్ నరేశ్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల ఎఫ్‌ఎల్‌సి తనిఖీ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

భక్తి శ్రద్ధలతో లక్ష పుష్పార్చన మహోత్సవం..!

గోవింద నామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం

భక్తులతో కిక్కిరిసిన పాలెం వెంకన్న ఆలయం

బిజినేపల్లి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : పేదల తిరుపతిగా పేరుగాంచిన పాలెం శ్రీ అలివేలు మంగా సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో వెంకటేశ్వరుడికి లక్ష నామాలతో లక్ష తులసీ అర్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మాఘశుద్ధ చవితి మంగళవారం లక్ష తులసి అర్చన మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. ప్రధానాల ముఖ మండపంలో ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలతో దివ్య మనోహరంగా అలంకరించిన అర్చకులు ప్రత్యేక వేదికపై తీర్చిదిద్దారు. అర్చక బృందం వేద పండితులు స్వామి, అమ్మవార్ల సహస్రనామ పఠనాలతో వివిధ రకాల పూలతో లక్షపుష్పార్చన పూజలు సంప్రదాయ రీతిలో వైభవంగా నిర్వహించారు. తిరుమలలో తిరుమలేశుడికి నిర్వహించే విధంగా పాలెం వెంకటేశ్వర పూజలు చేపడుతుండడంతో సుదూర ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని తిలకించి తన్మయత్వం పొందారు. వేద పండితులు ఏడుకొండల వాడిని లక్ష నామాలతో కొలుస్తూ లక్ష తులసీ దళాలతో అర్చన చేపట్టారు. భక్తుల తాకిడితో ఆలయం కిక్కిరిసింది. లక్ష తులసీ అర్చన సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని రమణీయంగా తీర్చిదిద్దారు. భక్తులు స్వామిని దర్శించుకొని తమ గోత్రనామాలతో అర్చన చేపట్టేలా ఆలయ ధర్మకర్తలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు కొరవి రామానుజాచార్యులు మాట్లాడుతూ స్వామివారికి భక్తితో మనస్ఫూర్తిగా ఏదైనా పుష్పం సమర్పించిన, భవిష్యత్తులో ఆ కుటుంబంలో సంతానం, వాహనయోగం, గృహయోగం, స్థిర చరాస్తులు, స్వామివారి కృపతో భక్తుల ఇండ్లలో సిద్ధిస్తాయని అన్నారు. స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను హనుమంత వాహన సేవపై దేవాలయం దగ్గర నుంచి గ్రామ పుర వీధుల గుండా మేళతాళాల వాయిద్యాలతో, భక్తి శ్రద్ధలతో భక్తులు స్వామి అమ్మవార్లకు పురవీధులలో హారతులతో స్వాగతం పలికారు. లక్ష పుష్పార్చన అనంతరం పాలెం వెంకన్నస్వామి భక్తులకు దర్శనభాగ్యం కలిగించాడు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాల వితరణ చేపట్టారు. కార్యక్రమాల్లో ఆలయ ఛైర్మన్ జున్నా శేఖర్‌రెడ్డి, ఈఓ రంగారావు, ధర్మకర్తలు రెడ్డి నారాయణరెడ్డి, గంధం వెంకటేష్,సొప్పరి బాలస్వామి, పెద్ద కురుమయ్య, సురెందర్ పాల్గొన్నారు.

లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్న అర్చకులు

లక్ష పుష్పార్చన అనంతరం స్వామివారిని ఊరేగిస్తున్న భక్తులు

శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు..

చిన్నచింతకుంట,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు మంగళవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తజనం స్వామివారిని దర్శించుకున్న అనంతరం కానుకల రూపేన స్వామివారిహుండీలో వేసిన నగదును ఆలయ అధికారులు ఆలయ ఈఓ మహేశ్వర్‌రెడ్డి, ఆలయ పర్యవేక్షకులు మదన్‌కుమార్ సమక్షంలో లెక్కించారు. రెండు నెలల హుండీ ఆదాయం 13లక్షల 5వేల 790రావడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో భక్తులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

స్వామివారి హుండీని లెక్కిస్తున్న భక్తులు

20నుంచి విజయసంకల్ప యాత్ర..!

- 11రోజులు 21అసెంబ్లీ సెగ్మెంట్లు
- ఎంపీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు..
- మోడీని మరోసారి ప్రధానిగా గెలిపిస్తాం..
- పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేయాలి
- సీఎం ప్రతి ఎకరాకు నీళ్లందేలా చర్యలు తీసుకోవాలి
- మీడియా సమావేశంలో బిజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

మహబూబ్‌నగర్బ్యూరో,ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: నారాయ ణపేట జిల్లా కృష్ణా ప్రాంతం నుంచి ఈనెల 20న విజయసంకల్ప యాత్ర ప్రారంభిస్తున్నట్లు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ వెలడించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు జితేందర్‌రెడ్డి, క్రమశిక్షణ కమిటీ సభ్యులు నాగూరాజు నామాజీ, చింతల రాంచంద్రారెడ్డి, పద్మజారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి తోపాటు ఇతర ముఖ్య నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. 11రోజులపాటు రోజుకు రెండు నియోజకవర్గాల్లో 68మండలాలను కలుపుతూ 500 గ్రామాల గుండా 650 కిలోమీటర్లు యాత్ర కొనసాగుతుందన్నారు. మహబూబ్‌నగర్, నల్గొండ, నాగర్‌కర్నూల్ జిల్లాలోని 21 అసెంబ్లీ సెగ్మెంట్లలో యాత్ర చేపట్టి గత పదేండ్లలో మోడీ హయాంలో చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ మోడీ మరోసారి ప్రధాని అయ్యేలా కృషి చేయాలని కోరుతామన్నారు. మక్తల్, నారాయణపేట, ప్రపంచ దేశాల్లో భారతదేశం మోడీ హయాంతో 3వ స్థానానికి వచ్చిందని వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా 2047 వరకు అభివృద్ధి చెందిన దేశంగా తయారు చేయడమే లక్ష్యంగా మోడీ ముందుకు వెళ్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. యాత్రతో అన్ని వర్గాల ప్రజలు, రైతులు, మహిళలు, యువతను కలుస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ మోడీ హయాంలో చేపట్టిన పథకాలను వివరిస్తామన్నారు. క్షేత్ర స్థాయిలో పథకాలను తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. మరోసారి మోడీ ప్రధానిగా గెలిపిస్తామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి కేవలం కొడంగల్ ప్రాంతం అభివృద్ధి కోసం కొడంగల్ అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేయడం కాదని, ఉమ్మడి పాలమూరు జిల్లా వలసలకు నిలయంగా ఉందని, మొత్తం పాలమూరు అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. అసెంబ్లీలో కేవలం కృష్ణా నదిపై కట్టిన ప్రాజెక్టులపై చర్చ జరుపుతూ బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒకరిని ఒకరు తిట్టుకోవడం కాదని చేపట్టబోయే పనులనై దృష్టి పెట్టాలన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో 400హామీలు ఇచ్చిందని అన్ని నెరవేర్చాలని కోరారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను, అవినీతిని చేయిస్తూ కాలం దాటవేస్తున్నారని దుయ్యబట్టారు. వరద నీటిని జూరాల నుంచి తీసుకుంటే ఖర్చు అవుతుందని అభిప్రాయపడ్డారు. కొత్త ప్రాజెక్టులను డిజైన్ చేసేటప్పుడు ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి అందరి అభిప్రాయం తీసుకోవాలని సూచించారు. పాలమూరు జిల్లాలోని ప్రతి ఎకరాకు నీళ్లిచ్చేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. కార్యక్రమంలో ఏపీ మిథున్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్‌రెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షుడు నారాయణ, గద్వాల జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీకే అరుణ

ఇసుక అక్రమ రవాణాను అరికట్టండి...

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో పోలీస్, రెవెన్యూ, మైనింగ్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు సమర్ధవంతంగా చర్యలు చేపట్టాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ సమావేశ భవనంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు కావాల్సిన ఇసుక రీచ్లు అందుబాటులో ఉన్నాయని, కొత్త రీచ్లను ప్రజల అవసరాల రీత్యా అందుబాటులోకి తీసుకొని రావాలని, ప్రజలకు ఇసుక కొరత లేకుండా చూడాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా జరగకుండా అరికట్టాల్సిన బాధ్యత పోలీస్ శాఖదేనని తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలించుకుపోయే ట్రాక్టర్లను, ట్రిప్పర్లను సీజ్ చేయాలని, అట్టి వాహన యజమానులపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు. అక్రమంగా ఇసుకను తరలించుకుపోయే వాహనాలను గుర్తించి పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సమాచారమందించాలని ప్రజలను కలెక్టర్ కోరారు. ప్రభుత్వం నిర్ధేశించిన ఇసుక పాలసీని సమర్ధవంతంగా అమలు చేయాలని, క్షేత్ర స్థాయిలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. మైన్స్ శాఖ అధికారుల నుంచి ఇప్పటి వరకు జిల్లాలో గల రీచ్‌ల నుంచి తీసిన ఇసుక, మిగతా బ్యాలెన్స్, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇసుక తరలించే వాహనాలను నిర్దిష్ట సమయాల్లోనే అనుమతించాలని పోలీస్ శాఖకు స్పష్టం చేశారు. ఇసుక తరలింపుకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. ఇసుక తరలించే వాహనాల్లో రసీదులను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఓవర్ లోడ్‌తో వెళ్లే ట్రిప్పర్లను గుర్తించి చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు, మైన్స్ ఏడీ సాంబశివరావు, డీఎస్పీలు, ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

విద్యుత్ అధికారుల ఇష్టారాజ్యం..

- బిల్లింగ్‌లో వెనుకబడ్డ జడ్చర్ల
- ఇష్టారీతిగా సిబ్బంది విధుల నిర్వహణ
- డీఈ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్ఈ

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: జడ్చర్ల ఏడీఈ కార్యాలయాన్ని మంగళవారం ఎస్ఈ వేముల ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన సుమారు 11:30గంటల సమయానికి కార్యాలయానికి చేరుకోగా డీఈ కార్యాలయానికి ఇంకా చేరుకోలేదు. అయితే ఏడీఈ శ్రీనివాస్ విధుల్లో ఉన్నారు. ఎస్ఈ విజిట్‌కు వచ్చిన సంగతి తెలిసి డీఈ కృష్ణమూర్తి మధ్యాహ్నం విధులకు కార్యాలయానికి చేరుకున్నట్లు సమాచారం. మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా 93శాతం బిల్లింగ్ కాగా జడ్చర్లలో 60శాతం మాత్రం కావడంపై ఎస్ఈ ఆరా తీశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారానికి వందశాతం పూర్తి చేయాలని చెప్పారు. ఈమేరకు ఎస్ఈని వివరణ కోరగా నెలవారీ బిల్లింగ్ ఆలస్యం అవుతున్న కారణంగా కార్యాలయాన్ని విజిట్ చేసినట్లు తెలిపారు. ప్రైవేట్ మీటర్ రీడర్లు బిల్లింగ్ ఆపేయడం కారణంగా కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవమేనని ఆయన పేర్కొన్నారు. అయితే వారు సోమవారం నుంచి విధులు నిర్వర్తిస్తున్న దృష్ట్యా బిల్లింగ్ బుధవారానికి 100శాతం పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. రేషన్ కార్డు సర్వీస్ నెంబర్‌కు లింక్ చేస్తే ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకానికి అర్హులవుతారని వెల్లడించారు. అధికారుల ఇష్టారాజ్యం వల్లే బిల్లింగ్‌లో జడ్చర్ల వెనుకబడ్డట్లు తెలుస్తున్నది.

సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు:జిల్లా కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : సమయ పాలన పాటించకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హెచ్చరించారు. మంగళవారం ఆయన జిల్లాలోని మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మద్దూరు ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో పని చేస్తున్న ఎఎన్ఎం, సెకండ్ ఎఎన్ఎంలు సమయ పాలన పాటించడం లేదనే ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని, ఇకపై అదే మళ్ళీ పునరావృతమైనా, సిబ్బంది పనితీరు మారకపోయినా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అక్కడి మెడికల్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. మద్దూరు పరిధిలోని మొత్తం 11 సబ్ సెంటర్లలో 14మంది ఎఎన్ఎంలు ఎన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అందరూ చాలా అనుభవం కలిగిన సిబ్బంది ఉన్నా వైద్య సేవల పరంగా అనుకున్నంత పని జరగడం లేదని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. కొందరు ఉదయం వచ్చి మధ్యాహ్నానికే ఇళ్లకు వెళ్లిపోతున్నారన్నారు. ఇకపై వైద్యులు, సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు, ఇతర సిబ్బంది ఖచ్చితంగా సమయ పాలన పాటించాలని ఆయన ఆదేశించారు. ఎఎన్ఎంల పనితీరును క్షేత్రస్థాయిలో సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు, ఇతర సిబ్బంది ఖచ్చితంగా సమయపాలన పాటించాలని ఆయన ఆదేశించారు. ఏఎన్ఎంల పనితీరును క్షేత్రస్థాయిలో సూపర్‌వైజర్లు పర్యవేక్షించాలన్నారు. గ్రామాల వారిగా ఏఎన్‌సి నమోదును అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలకు వైద్య పరీక్షల కోసం 102 వాహనం అందుబాటులో ఉంటుందా అని, ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పాలని ఎఎన్ఎంలను అడిగారు. ప్రతి నెలలో ఎన్ని కాన్పులు జరుగుతున్నాయి? గర్భిణీలను కాన్పుల కోసం ఏ ఆసుపత్రికి పంపిస్తున్నారని ప్రశ్నించారు. హై రిస్క్ కేసుల విషయంలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. బర్త్ ప్లాన్ ఎలా చేస్తున్నారని, ప్రణాళిక ప్రకారమే చేయాలన్నారు. గర్భిణీల నమోదుతో పాటు కాన్పు జరిగే వరకు వారికి ప్రభుత్వ పరంగా అందించిన వైద్య సేవల వివరాలన్ని రికార్డులో ఉడాలన్నారు. ఇమ్యునైజేషన్ వంద శాతం పూర్తి చేయాలన్నారు. మండలంలోని దమగన్‌పూర్, రెనివట్ల గ్రామాలకు చెందిన గర్భిణీలకు ప్రైవేట్ డెలివరీలు ఎందుకు అయ్యాయని, ప్రైవేట్ డెలివరీల వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. పల్లెర్ల,పెదిరిపాడు గ్రామాలకు సంబంధించి గతనెల ఎన్ని డెలివరీలు అయ్యాయని, ఈనెలలో ఎన్ని ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ డెలివరీలకు ఆస్కారం ఇవ్వకుండా ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు చేసుకునేలా గర్భిణీలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఎన్‌సిడి కార్యక్రమంలో ఏఏ టెస్టులు చేస్తున్నారని, ఎన్‌సిడి ఎంతవరకు వచ్చిందన్నారు. ఎన్‌సిడిలో బిపి, షుగర్ టెస్టులు చేసిన తర్వాత పేషంట్ల ట్రీట్మెంట్ బుక్‌లో అన్ని వివరాలను నమోదు చేయాలని చెప్పారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో ఆర్‌బిఎస్‌కె కార్యక్రమం కొనసాగుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు నమ్మకం కలిగించేలా వైద్య సిబ్బంది తమ పనితీరును మెరుగు పరచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మెడకల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎఎన్ఎంలతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలి..

ప్రమాదం సంభవించినప్పుడు బాధపడే కన్నా..

జాగ్రత్తలు పాటించడం మిన్నా...

ద్విచక్ర వాహనదారులు

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

పెద్దమందడి,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త : పురాతన కాలం నుంచి కొనసాగుతున్న పద్ధతి నివారణ కంటే నిరోధన ఉత్తమం అని,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించినప్పుడే ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పడుతుందని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి అన్నారు. జనవరి 15 నుండి ఫిబ్రవరి 14 వరకు నిర్వహించే రోడ్డు భద్రత కార్యక్రమాలలో భాగంగా మంగళవారం పెద్దమందడి మండలం మోజర్ల గ్రామంలోని ఉద్యాన కృషి కాలేజ్ లో వెస్టన్ ఆంధ్రా టోల్ ప్లాజా ప్రవేట్ లిమిటెడ్ శాఖాపూర్ వారు నిర్వహించిన రోడ్డు భద్రతపై జరుగు అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.మొదటగా ఎస్పీని కళాశాల ప్రిన్సిపాల్ బృందం పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.తరువాత వెస్టన్ ఆంధ్ర టోల్ ప్లాజా ప్రవేట్ లిమిటెడ్,ప్రాజెక్ట్ హెడ్ దీపా మాడయ,జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తికి స్వాగతం పలికి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ప్రమాదం సంభవించినప్పుడు బాధపడే కన్నా ప్రమాదం జరగకముందు జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమమని సూచించారు.జనవరి 15వ తేదీ నుండి ఫిబ్రవరి 14వ తేదీ వరకు జరుగు రోడ్డు భద్రత వారోత్సవాలలో ప్రజలకు,విద్యార్థినీ విద్యార్థులకు,ఆటో డ్రైవర్లకు, లారీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేస్తూ చైతన్య పరిచే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రమాదాల బారిన ఎక్కువ మొత్తంలో పడే యువత వాహనాన్ని నడిపే క్రమంలో తమ కుటుంబ సభ్యులను మదిలో ఉంచుకుంటూ భవిష్యత్తును దృష్టిలో ఉంచుతూ వాహనాన్ని నడపాలని సూచించారు.వాహనాన్ని నడిపే క్రమంలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని నిర్లక్ష్యంగా అతివేగంతో వాహనాలను నడపకూడదని సూచించారు.ప్రమాదం సంభవించడం,వేగం ఈ రెండు అంశాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయని,వేగాన్ని పెంచినప్పుడు తగ్గుతుందనే అంశాన్ని విద్యార్థులకు వివరించారు.అతివేగంగా వాహనాన్ని నడిపితే ఆనందం వస్తుంది అనే ఆలోచనతో ముందుకు సాగాలని సూచించారు.హెల్మెట్ ధరించి వాహనాన్ని నడిపినప్పుడు ప్రమాదం జరిగినా గాయాలు కాకుండా బ్రతికే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వెస్టన్ ఆంధ్ర టోల్ ప్లాజా ప్రవేట్ లిమిటెడ్ శాఖాపూర్ ప్రాజెక్టు హెడ్ దీపా,కళాశాల డీన్ సైదయ్య,ఆపరేషన్స్ మేనేజర్ సంతోష్,మెయిన్టెనెన్స్ మేనేజర్ బాలమురుగన్,రూట్ సైదయ్య,ఆపరేషన్స్ మేనేజర్ ప్లాజా సిబ్బంది,కళాశాల సిబ్బంది,పెద్దమందడి ఎస్సై శివకుమార్,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పి

మాక్ పోలింగ్ అనంతరం గోదాంలో ఈవీఎంలు భద్రం

గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం యంత్రాల మొదటిస్థాయి తనిఖీ (ఎఫ్ఎల్‌సి) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి ఇవిఎంలను గోదాములో బద్రపరచడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్ అన్నారు. మంగళవారం జిల్లాలోని ఈవిఎంల మొదటి లెవెల్ చెకింగ్ నిర్వహణ అనంతరం మాక్ పోల్ నిర్వహించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పిజెపి క్యాంపు సముదాయంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగు యంత్రాలను ఈవిఎం గోదాములో సేరియాల్ నెంబర్ ప్రకారం ఏర్పాటు చేసి సీల్ చేసి భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు, సి సెక్షన్ సుపరిండెంటె నరేశ్, విజయ్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలను గోదాంలో భద్రపరిచిన అధికారులు

పేద మహిళకు కుట్టు మిషన్ వితరణ..

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి13 ప్రభాతవార్త:లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ రాధకృష్ణ కుమార్తె సాయివీణ, రాకేష్‌ల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తిమ్మాజిపేట మండలం బావాజీపల్లి గ్రామానికి చెందిన పేద మహిళసంగీతకు కుట్టుమిషన్‌నుఅందించారు. ఈ సందర్భంగా రీజియన్ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ సేవాభావం కలిగిన ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యుల ప్రత్యేకమైన రోజున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తే సహాయం చేయడం అలవాటుగా మారిపోతుందని, సహాయం పొందిన వారి జీవితాల్లో వెలుగులు నింపిన వారవుతారన్నారు. సంగీతకు కుట్టు మిషన్ అందించడం పట్ల సాయివీణ, రాకేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు రామకృష్ణరెడ్డి, మాజీ గవర్నర్ రాధకృష్ణ, రీజియన్ కాన్ఫరెన్స్ కోశాధికారి గోపాలకృష్ణ, కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు తెప్ప శ్రీను, ప్రేమ్‌కుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మరికల్ సిఐగా కె.రాజేందర్‌రెడ్డి

నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : మరికల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా కె.రాజేందర్‌రెడ్డి మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇంతకుముందు వికారాబాద్ జిల్లా తాండూరు సిఐగా విధులు నిర్వర్తించి బదిలీపై ఐజి కార్యాలయం వెయిటింగ్ నుండి మరికల్ సిఐగా వచ్చారు. ఇంతకుముందు మరికల్ సిఐగా ఉన్న రాజేందర్ ఐజిపి కార్యాలయానికి బదిలీ అయ్యారు. సిఐగా బాధ్యతలు తీసుకున్న అనంతరం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను కలసి బొకే అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి సర్కిల్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు లేకుండా శాంతిభద్రతలు పరిరక్షించాలని సూచించారు. అనంతరం సిఐ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలందిస్తామన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని సిఐ తెలిపారు.

లైబ్రేరియన్ ఉద్యోగానికి ఎంపికైన (గ్రామ) కార్యదర్శి

కొత్తకోట,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త : ప్రభుత్వ ఉద్యోగం సాధించడాలంటే చదువు పట్ల చాలా ఆసక్తి కసి ఉండాలి దానికి తోడు కష్టపడి చదవాలి.అప్పుడే ఉద్యోగం సాధించగలం కానీ కొత్తకోట పట్టణ కేంద్రానికి చెందిన ఈగపూరి శ్రీనివాస్ రెడ్డి ఓ ప్రక్క ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే ఇప్పుడు మరో ఉద్యోగాన్ని సాధించాడు.కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు.అనేదానికి ఈ యువకుడే నిదర్శనం.ఇటీవల విడుదలైన గ్రూప్ సంబంధించిన గురుకుల లైబ్రేరియన్ ఫలితాల్లో కొత్తకోట పట్టణానికి చెందిన ఈగపూరి శ్రీనివాస్ రెడ్డి గురుకుల లైబ్రేరియన్ ఉద్యోగానికి అర్హత సాధించాడు.శ్రీనివాస్ రెడ్డి ఇప్పటికే కొత్తకోట మండలం రామనంతాపూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడు.లైబ్రేరియన్ ఫలితాల్లో తన పేరు రావడం ఎంతో ఆనందంగా వుందని,గతంలో నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్‌లో సైతం అర్హత సాధించినట్లు తెలిపారు.గ్రూప్ 1లో విజయం సాధించడమే నా లక్ష్యం అన్నాడు.దీంతో శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేసాడు.

విద్యార్థినులు సరోజినినాయుడుని స్ఫూర్తిగా తీసుకోవాలి

-క్లాస్‌మెట్ క్లబ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్

కల్వకుర్తి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:సరోజిని నాయుడును ప్రతి విద్యార్థిని స్ఫూర్తిగా తీసుకోవాలని క్లాస్‌మెట్ క్లబ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్ అన్నారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం సరోజిని నాయుడు జయంతి సందర్భంగా విద్యార్థినులకు పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి క్లాస్‌మెట్ క్లబ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటంలో సరోజిని నాయుడు పోషించిన పాత్ర ఎంతో గొప్పదన్నారు.తన కవితల ద్వారా ప్రజలను చైతన్యం చేయడంతో పాటు స్వాతంత్ర సమరాన్ని రగిలించారు. విద్యార్థినులు ఆమె అడుగుజాడల్లో నడిచి ఉన్నతంగా రాణించాలన్నారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బాదం రాఘవేందర్, చిగుళ్లపల్లి శ్రీధర్, బాదం హరీష్ తదితరులు ఉన్నారు.

నల్లగొండ బహిరంగ సభకు తరలివెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

ఉప్పునుంతల,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా వాటర్ ప్రాజెక్టును అప్పజెప్పడాన్ని నిరసిస్తూ మంగళవారం నల్లగొండలో నిర్వహించిన సభకు ఉప్పునుంతల మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవిందర్‌రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు నల్లగొండ సభకు బయలుదేరారు. రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి అప్పజెప్పడాన్ని వ్యతిరేకిస్తూ, భవిష్యత్తులో రాష్ట్రంలో నీటిని వాడకంలో చాలా ఇబ్బందులు ఎదురవుతాయని తెలంగాణ ఉద్యమ ప్రదాత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పిలుపు మేరకు బయలుదేరి వెళ్లారు. నల్గొండ సభకు బయలుదేరిన వారిలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవిందర్‌రావుతోపాటు మాజీ సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు బాలునాయక్, లత్తిపూర్ మాజీ సర్పంచ్ మల్లేష్, తాడూరు కృష్ణయ్య, బిఆర్ఎస్ గ్రామ సంఘం, అధ్యక్ష, కార్యదర్శులు, యువకులు, పార్టీ శ్రేణులు, పార్టీ అభిమానులు తరలివెళ్లారు.

నూతన ఎస్సైని కలిసిన పార్టీల నాయకులు

ఇటిక్యాల,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : మండల పరిధిలోని కోదండపురం పోలీస్ స్టేషనుకు నూతన ఎస్సైగా రజిత మూడు రోజుల క్రితం పదవి బాధ్యతలు చేపట్టగా మంగళవారం మర్యాదపూర్వకంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యదవ్ పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు అల్లాబకాష్, కృష్ణ, శ్రీను, మహేష్ ఎస్సైని కలిసిన వారిలో ఉన్నారు. అదేవిధంగా మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు జగదీష్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కెకెరెడ్డి, ఉపాధ్యక్షులు శివరాంరెడ్డి, బిజెవైఎం మండల అధ్యక్షులు మహేంద్రనాయుడు, ప్రధాన కార్యదర్శి రాజు, శంకర్, మహేష్ తదితరులు నూతన ఎస్సై రజితను శాలువాతో సత్కరించి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రైవేట్ ఆసుపత్రులలో నూటికి నూరు శాతం సాధారణ కాన్పులు జరగాలి...

డిఎం.హెచ్.ఓ.డాక్టర్ జయచంద్ర మోహన్

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త : వనపర్తి జిల్లాలోని కాన్పులు నిర్వహించే ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్స్ మరియు మేనేజ్మెంటు వారికీ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో డాక్టర్ జయచంద్ర మోహన్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి,అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.నూటికి నూరు శాతం సాధారణ కాన్పులు జరగాలి,సిజేరియన్ కాన్పులు తగ్గించాలి అని అన్నారు.సాధారణ కాన్పుల మీద గర్భిణీ స్త్రీలకు ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్స్ అవగాహన కల్పించాలని అన్నారు.యోగ మెడిటేషన్ చేయాలి, ఆసుపత్రులలో కాన్పు అయిన తరువాత సమాచారాన్ని అన్లైన్లో బర్త్ పోర్టల్ సైట్‌లో నమోదు చేయాలన్నారు.సిజేరియన్ కాన్పులకు సాధారణ కాన్పులకు వాళ్ళు తేడా గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి చంద్రయ్య,మధు హెచ్ఇ పాల్గొన్నారు.

పోలీసులు అంకిత భావంతో పనిచేయాలి: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నర్వ, ధన్వాడ పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం నర్వ, ధన్వాడ పోలీస్ స్టేషన్లను ఆకస్మింగా తనిఖీ నిర్వహించారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడం జరిగింది. పోలీస్ స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారానికోసారి శ్రమదాన్ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ విధులు నిర్వర్తించే సమయంలో ప్రతి ఒక్కరు క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని, యూనిఫామ్ నిట్ టర్న్ అవుట్ కలిగి ఉండాలని సూచించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా కార్యాలయంలో నన్ను సంప్రదించాలని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యప్తు వివరాలను ఎస్సై, సిఐలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో రోజువారిగా నమోదవుతున్న ఫిర్యాదులు, కేసుల వివరాలు, రికార్డులను పరిశీలించి పోలీస్ స్టేషన్ 5ఎస్ ఇంప్లిమెంటేషన్ చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ అత్యంత బాధ్యతాయుతమైన వ్యవస్థ అని, విధుల పట్ల అంకితభావంగా ఉండాలని ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత అని, ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగ నిలవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. దొంగతనాల నిర్మూలనకొరకు నిఘా ఏర్పాటు చేయాలని, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. రహదారి వెంట డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాలను నివారించడానికి కృషి చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలను కట్టడి చేయడానికి సిసి కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్యపరచాలని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ధన్వాడ పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ ధన్వాడ పోలీస్ స్టేషన్ నూతన భవనానికి సంబంధించిన ప్లాన్‌ను పరిశీలించి ఎస్సై కార్యాలయాన్ని సిబ్బంది రెస్టు రూమ్ గదులను, ఫిర్యాదుదారులు వచ్చే వారికి సపరేట్ హాల్, ఫర్నీచర్ తగిన ఏర్పాట్లు చేయాలని త్వరగా పనులు పూర్తి చేయాలని పోలీస్ అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో నూతన సిఐలు రాజేందర్, కె. రాజేందర్‌రెడ్డి, ఎస్సైలు కుర్మయ్య, రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీకి పుష్పగుచ్ఛంతో అహానిస్తున్న దృశ్యం

పోలీస్ సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

రోడ్డు రవాణా కార్మికులకు సెక్షన్స్ 106 (1) (2) రద్దు చేయాలి

కొత్తకోట ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: భారతీయ న్యాయ సంహితతో ప్రమాదకరమైన సెక్షన్స్ 106(1)(2)లను రద్దు చేసి రోడ్డు రవాణా రంగాన్ని రక్షించాలని సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ అన్నారు. మంగళవారం కొత్తకోటలో ఆటో కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు రవాణా రంగ కార్మికులకు సామాజిక భద్రత చట్టాన్ని రూపొందించాలని ఆటో క్యాబ్ డ్రైవర్లకు జీవనభృతి 4500 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. రవాణా రోడ్డు డ్రైవర్లకు బిఎస్ఎస్ సెక్షన్ ప్రకారం ప్రమాదాలు జరిగితే ఐదు సంవత్సరాలు వరకు జైలు శిక్ష జరిమానా విధించడంతో డ్రైవర్లు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వైద్యుల నిర్లక్ష్యం వల్ల మనిషి చనిపోతే రెండు సంవత్సరాలు జైలు అతివేగంగా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల చనిపోయిన డ్రైవర్ల పోలీసులకు గాని మెజిస్ట్రేట్ నివేదించకుండా అక్కడి నుండి తప్పించుకుంటే 10 సంవత్సరాలు జైలు శిక్ష జరిమానా విధించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించడం అన్యాయమని అన్నారు. భారీ శిక్షలు జరిమానాల వల్ల రవాణా రంగాన్ని మరింత నాశనం చేస్తుందని ఆరోపించారు. ప్రమాదాలను తగ్గించేందుకు మోటార్ వాహన చట్టాన్ని సవరణలు చేస్తామన్న పేరుతో కేంద్ర ప్రభుత్వం 2019ఎంవియాక్టు తీసుకువచ్చిందని చిన్న చిన్న పొరపాట్లకు వేలాది రూపాయలు జరిమానాలు వసూలు చేస్తూ డ్రైవర్లకు జైలు శిక్షలు అమలు చేసేందుకు చట్టం తీసుకోచ్చిందని ఆయన చెప్పారు. రవాణా రంగంలోని చిన్న యజమానులు ఓనర్ కం డ్రైవర్లుగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ చట్టం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల ఆటో డ్రైవర్లకు పూట గడపడం కష్టంగా మారిందని చెప్పారు. విద్యావంతులై ఉండి ఉద్యోగం దొరక్క స్వయం ఉపాధి కింద ఆటో డ్రైవర్‌గా గా పని చేసుకుంటూ జీవన్ కొనసాగిస్తున్నారని వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో క్యాబ్ తుఫాను డ్రైవర్లకు గీత నేత బీడీ కార్మికులకు ఇస్తున్న జీవనభృతిని నెలకు 4500 ఇవ్వాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ప్రతాప్, కోశాధికారి అంజనేయులు, ఎన్.ప్రభాకర్, మైను, ఆనందు, ఆశీర్వాదము, జి.కురుమూర్తి యాదవ్, మహమూద్, శేఖర్ గౌడ్, రాజ్‌కుమార్, చంటి తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోటలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆటో కార్మికులు

కానిస్టేబుల్‌గా ఎంపికైన అభ్యర్థులకు సన్మానం...

వీపనగండ్ల,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త: గోపాల్ దిన్నె గ్రామానికి చెందిన ఇద్దరు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక కావడంతో ఆ గ్రామస్తులోని విద్యాభిమానులు సంతోషం వ్యక్తం చేస్తూ వారికి మంగళవారం నాడు సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఇద్దరు కానిస్టేబుల్‌కు ఎంపికైన 1,మిట్ట కడుపుల భాస్కర్ తండ్రి బక్కన్న,2.మిట్ట కడుపుల శివకుమార్ తండ్రి నరసింహలకు అదేవిధంగా తల్లిదండ్రులకు,గ్రామ రైతులు,స్కూల్ టీచర్స్, విద్యార్థుల సమక్షంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ హెచ్ఎం శ్రీనివాసులు,పంచాయతీ కార్యదర్శి విక్రమ్,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ విజయ్,డీలర్ సింగయ్య మాట్లాడుత వెనుకబడిన గోపాల్ దిన్నె గ్రామంలో ఉన్నత విద్యను అభ్యసిస్తూ పోటీపరీక్షలో కానిస్టేబుల్ గా సెలెక్షన్ అభ్యర్థులను వారు అభినందించడం జరిగింది.వీరిని ఆదర్శంగా తీసుకుని గ్రామానికి మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని వారు పిలుపునిచ్చారు.రానున్న రోజుల్లో పేద విద్యార్థులకు వివిధ సౌకర్యాలు కల్పించడం కోసం గ్రామ రైతులు,ప్రజా ప్రతినిధులు సహకారంతో స్కూల్ అభివృద్ధి కోసం ప్రయత్నం చేస్తామని వారన్నారు.సన్మానం పొందిన భాస్కర్,శివకుమార్ మాట్లాడుతూ ఇలాంటి సన్మానం చేయడం చాలా ఆనందంగా ఉందని,ఇది మా తల్లిదండ్రుల శ్రమ మరువలేమన్నారు.భవిష్యత్తులో విద్యార్థులు చదువును ఇష్టంగా చదివి ప్రయోజకులు కావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కురుమయ్య,సింగిల్ విండో డైరెక్టర్ ఎల్ల స్వామి,గ్రామ రైతులు వెంకటయ్య,నడిపి కృష్ణయ్య,టీచర్ బాల గౌడు,సత్తెమ్మ,తల్లిదండ్రులు మిట్ట కడుపుల నరసింహ,మెట్ట కడుపుల బక్కయ్య,గ్రామ యువకులు రాజు,శాంతయ్య,సుధాకర్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన వారిని సన్మాన కార్యక్రమం దృశ్యం

16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి..

సమ్మె పోస్టర్లను విడుదల చేసిన ఏఐటియుసి జిల్లా కోశాధికారి ఆశన్న

ఇటిక్యాల,ఫిబ్రవరి13 ప్రభాతవార్త:దేశ సంపదను కార్పోరేట్లకు దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం అలాగే కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 16 వ తేదీన శుక్రవారం జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా కోశాధికారి ఆశన్న పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని కొండేరు గ్రామంలో హమాలీ కార్మిక సంఘం నాయకుల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన పోస్టర్లను ఆశన్న ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆశన్న మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రధాని మోడీ పాలనలో పదేళ్లుగా అన్ని రంగాలలో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులకు కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని మోసపూరిత హామీలను తిప్పికొట్టాలని కార్మికులకు వేతనాలు పెంచాలని కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్మిక విధానాలను వ్యతిరేకిస్తూ తలపెట్టిన 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్ని కార్మిక సంఘాలు కలిసి విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా కోశాధికారి ఆశన్న పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హమాలీ కార్మిక సంఘం నాయకులు అన్వేష్, పరశురాముడు, బీచుపల్లి రమేష్‌బాబు, శివన్న, చిన్న కుర్మయ్య, అంజి, మద్దిలేటి, జానకి రాముడు తదితరులు పాల్గొన్నారు.

సమ్మె పోస్టర్లను విడుదల చేస్తున్న ఏఐటియుసి హమాలీ కార్మిక సంఘం నాయకులు

ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆర్థిక సాయం

రాజాపూర్,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి చుక్కంపేట్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మరణించడంతో మృతుడి అంత్యక్రియలకు మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. మండల పరిధిలో గల చొక్కంపేట్ గ్రామానికి చెందిన బాలయ్యగౌడ్ సోమవారం సాయంత్రం అనారోగ్యానికి గురై మరణించడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న జడ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చింపోడు అభిమన్యురెడ్డి, ఇరువురు వెంటనే స్పందించి మృతుడి కుటుంబ సభ్యులకు అంత్యక్రియ ఖర్చుల నిమిత్తము పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెంకటేష్‌గౌడ్, గ్రామ అధ్యక్షుడు శివకుమార్, మాజీ వార్డు మెంబర్ ఆంజనేయులు, యాదయ్య, కుమార్, రవి, చెన్నకేశవులు, గణేష్, కృష్ణయ్య, మహెందర్, సత్తయ్యగౌడ్, మంచాల కృష్ణయ్య, సేవ్యనాయక్, అజీమొద్దిన్, మంచాల నర్సింహులు, బత్తుల యాదయ్యగౌడ్, చాకలి ఆంజనేయులు, మంచాల మల్లేష్, యాదగిరి, కుమ్మరి కిష్టయ్య, మంచాల నర్సింహులు, కృష్ణయ్య, కుమార్‌గౌడ్, రాజుగౌడ్, మంచాల మల్లేష్, యాదగిరి, కమ్మరి కిష్టయ్య, మంచాల నర్సింహులు, కృష్ణయ్య, కుమార్‌గౌడ్, రాజుగౌడ్, మంచాల చంద్రయ్య, కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

ఎన్ఎస్ఐ పట్టణ కమిటీ సమావేశం

కొత్తకోట,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:కొత్తకోట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎన్ఎస్‌యుఐ పట్టణ కమిటీ అధ్యక్షుడు వి శ్యామ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పల్లెపాగు ప్రశాంత్ మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న విద్యా సమస్యలు విద్యారంగానికి ప్రకటిస్తున్న బడ్జెట్ గురించి ఈ సమావేశంలో చర్చించడం జరిగింది.పట్టణ ఎన్ఎస్‌యుఐ కొత్త కార్యవర్గ ఎన్నిక జరగడం జరిగింది.యువత విద్యార్థి పెడదారి పట్టకుండా ఎన్ఎస్‌యుఐ ప్రతి సభ్యుడు మంచి దారిలు నడుచుకొని ప్రజలకు విద్యార్థులకు సేవ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కార్యదర్శి ఎన్ జె బోయెజ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోతులపల్లి శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,ఎం ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు దిలీప్ రెడ్డి,విద్యార్థులు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రశాంత్

మద్దూరు పోలీస్ స్టేషన్ నూతన ఎస్‌హెచ్‌గా ఎస్సై ఎ.రామ్‌లాల్

నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : మద్దూరు పోలీస్ స్టేషన్ నూతన ఎస్‌హెచ్‌ఓగా ఎస్సై రామ్‌లాల్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు మహబూబ్‌నగర్ జిల్లా విఆర్ నుండి బదిలీపై మద్దూరు ఎస్‌హెచ్‌ఓగా రావడం జరిగింది. ఇంతకు ముందు ఉన్న ఎస్సై సురేష్‌గౌడ్ జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ ఎస్‌హెచ్‌గా వెళ్లారు. నూతన ఎస్సై మాట్లాడుతూ మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని అలాగే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరిత్యా కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం...

కల్వకుర్తి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన చెదుండ్ల వెంకటయ్య గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందించారు.మృతుడి కుటుంబానికి అండగా నిలుస్తానని హామీఇచ్చారు.మనోధైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండాలన్నారు. మృతుడి కుటుంబాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు నిజాముద్దిన్,శ్రీధర్‌రెడ్డి,జిల్లెల్ల గ్రామ మాజీ సర్పంచ్ గుమ్మకొండ రాములు, గ్రామ నాయకులు భాస్కర్, రమణగౌడ్, సురేష్, నవీన్,పరుశరాములు తదితరులు ఉన్నారు.

రెవెన్యూ బాధ్యతలు స్వీకరించిన మొహమ్మద్ అసదుల్లా....

**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 13

రూ.2.50 లక్షల ఎల్ఓసి అందజేత

గోపాలపేట,ఫిబ్రవరి13,ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి,రూ.2.50 లక్షల ఎల్ఓసి అందజేశారు. మంగళవారం గోపాలపేట మండల కేంద్రానికి చెందిన యాప చెట్టు ప్రకాశం కుమారుడు సంజీవ్‌కుమార్,గత కొన్నాళ్లుగాఅనారోగ్యంతో బాధపడుతున్నాడు మెరుగైన వైద్యం కోసంవనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కిమండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకు పోవడంతో మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే నిధులనుంచి రెండు లక్షల50 వేల రూపాయలను చెక్కును అందజేశారు.తన కుమారుడి వైద్యం కోసం ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆవుకోవడంతోవారి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

వీపనగండ్ల ఎస్సైకి సన్మానం

వీపనగండ్ల,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త: వీపనగండ్ల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నందికర్ నాయుడు ను వీపనగండ్ల మండల కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు ఆయనను మంగళవారం నాడు సన్మానించారు.ఈ సందర్భంగా వీపనగండ్ల మండల మాజీ రైతుబంధు అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నారాయణరెడ్డి రఘునాథ్‌రెడ్డి వంగల వెంకటరెడ్డి బసవరాజ్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ వీపనగండ్ల మండలానికి నూతన ఎస్సైగా నందికార్ నాయుడు పదవీ బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా వారికి సన్మానం చేయడం జరిగిందని గ్రామాలలో ఎవరికి కూడా ఇబ్బందులు జరగకుండా శాంతి పద్ధతులకు విజాతం కలగకుండా అందరిని సమాన భాగంలో చూసుకొని తమ బాధ్యతను నెరవేర్చాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మహేష్ నాయుడు మునికొండ గోపి వెంకటస్వామి వల్లభాపురం మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి సుదర్శన్ రెడ్డి మౌలాలి రాంబాబు నాయుడు తిరుపతయ్య యాదవ్ రామన్ గౌడు తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

కేసీఆర్ సభకు వెళ్లిన గులాబీ నాయకులు

కొత్తకోట,ఫిబ్రవరి13,ప్రభాతవార్త: కృష్ణ జలాల పై చేపట్టిన చలో నల్గొండ బహిరంగ సభకు కొత్తకోట నుండి బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు ఉమ్మడి మండలాల నుండి పెద్ద ఎత్తున వెళ్లారు.దేవరకద్ర నియోజకవర్గంలో 8 మండలాల నుండి 7 బస్సులకు బయలు వెళ్లారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కృష్ణాజలాల వాటి పై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహిస్తున్న బహిరంగ సభలో కృష్ణాజలాల పై మాట్లాడనున్నానట్లు బియార్యేస్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బియార్యేస్ మండల అధ్యక్షుడు వామన్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్,జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్,కౌన్సిలర్లు ఖజమైనోద్దీన్,తిరుపతి,ఆకుల శ్రీను,సంజీవుడు,పరమేష్,అయ్యన్న,భీమ్ రెడ్డి,వినోద్,హోటల్ రాజు,బక్క గోవర్ధన్,నెర్రూ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి వేడుకలు జయప్రదం చేయాలి

శ్రీనాథ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు

బాలానగర్,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ అని, బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ దేశమతా సంచరిస్తూ బంజారాలకు హితబోధ చేశారని కాంగ్రెస్ పార్టీ నాయకులు, తిరుమలగిరి గిరిజన నాయకులు శ్రీనాథ్‌నాయక్ పేర్కొన్నారు. సేవాలాల్ మహరాజ్ గిరిజన ప్రజలను ఎంతో జాగృతం చేశరని, బంజారా సమాజాన్ని సేవాలాల్ మహరాజ్ ఏకం చేశారని గుర్తు చేశారు. జాతిని మూఢనమ్మకాల నుంచిహించా, మద్యపానం మొదలగు వ్యసనాలకు బానిస కాకుండా స్వచ్ఛమైన జీవనం కొనసాగించాలని బంజారాల గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ హితోపదేశం చేశారన్నారు. ఆయన జయంతిని బంజా రాలు ఒక పండుగలా జరుపుకుంటారని ఈనెల 15వ తేదీన సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని శ్రీనాథ్ నాయక్ పిలుపునిచ్చారు.

ఛలో నల్గొండ కార్యక్రమానికి తరలివెళ్లిన నిరంజన్‌రెడ్డి, రావుల చంద్రశేఖర్‌రెడ్డి

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త: ఉద్యమం ఊపిరిగా రాష్ట్రన్ని సాధించినాం...అదే స్ఫూర్తితో రైతుల ప్రయోజనాలను కాపాడుతం.ఎమ్మెల్యేలతో కలిసి సదా సీదాగా బస్సులో నల్లగొండ తరలిన నీళ్ళ నిరంజ నుడు.రైతుల ప్రయోజనాలను ఢిల్లీకి తాకట్టు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఛలో నల్గొండ కార్యక్రమానికి తరలివెళ్లిన నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గుప్పెడు మందితో ఉద్యమం ప్రారంభించి రాష్ట్రాన్ని సాధించిన కె.సి.ఆర్ కి తెలంగాణ హక్కులు కాపాడుకోవడం చిన్న విషయమని అయిన బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి రైతుల ప్రయోజనాలను ఢిల్లీకి తాకట్టు పెట్టిన కాంగ్రెస్ కుటిల నీతిని ప్రజలకు వివరించాలని ఛలో నల్గొండ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రాజెక్టుల నిర్వహణ కృష్ణా రివర్ బోర్డ్‌కు అప్పజెప్పడం వల్ల దక్షిణ తెలంగాణలో నల్గొండ పాలమూరు రంగారెడ్డి, హైదరాబాద్ సాగు త్రాగు నీటికి తీవ్ర ఇబ్బందులు వస్తాయని వ్యవసాయం తీవ్ర సంక్షోభానికి గురికాక తప్పదు అని అన్నారు.అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి రైతులప్రయోజనాల కోసం తీర్మానం వెనక్కి తీసుకోవాలని అదే విధంగా 6 నెలలో ట్రిబ్యునల్ మన నీటివాట తేల్చాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

లింగాల,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: లింగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. తోట విద్యార్థులు విద్యాబోధన చేశారు. ప్రధానోపాధ్యాయులుగా సి. నర్సింహస్వామి, మండల విద్యాశాఖ అధికారిగా ఎండి కబీర్, జిల్లా విద్యాశాఖాధికారి యు. నవ్య, డిప్యూటి విద్యాశాఖ అధికారిగా కె. హారిక, ఆర్‌జెడిగా జె. కవిత, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌గా ఎం.జస్వంత్ కలెక్టర్‌గా ఎస్. మణిశరణ్, విద్యాశాఖ మంత్రిగా కె. అఖిల్‌రాజ్, 56 మంది ఛాత్రోపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజన పథకంపై అవగాహన కల్పించాలి

● స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ ● జిల్లాస్థాయి అవగాహన సదస్సు

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి13 ప్రభాతవార్త: సంప్రదాయ చేతివృత్తుల వారిని, హస్తకళాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ వారి నైపుణ్యాలను పెంపొందిస్తూ ఆర్థికంగా బలోపేతం చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన (పథకం) తీసుకొచ్చిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పేర్కొన్నారు. ఈ పథకంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని జిల్లాస్థాయి అవగాహన సదస్సు నిర్వహించినట్లు సూచించారు.ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతానికి చెందిన అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పీఎం విశ్వకర్మ పథకంపై అవగాహన కల్పించేందుకు వీలుగా క్రిస్టియన్‌పల్లి, భూత్పూర్ రోడ్, మహబూబ్‌నగర్‌లోని ఎఎస్ఎన్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఎంఎస్ఎంఈ (మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్) అభివృద్ధి కార్యాలయం, హైదరాబాద్,జిల్లా పరిశ్రమల కేంద్రం,మహబూబ్‌నగర్ సహకారంతో జిల్లాస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో ఎలా దరఖాస్తు చేసుకోవాలనే దానిపై అవగాహన కల్పించారు. కుమ్మరులు, స్వర్ణకారులు, కుమ్మరులు, వడ్రంగులు, శిల్పులు, చేతి వృత్తులవారు, హస్తకళాకారులు వంటి 18 కేటగిరిలలో పని చేస్తున్న వారు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందవచ్చని అన్నారు. వడ్రంగులు, పడవల తయారీదారులు , కమ్మరులు, తాళాల తయారీదారులు, బంగారం, వెండి

హాజరైన అధికారులు, విశ్వకర్మలు

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

ఆభరణాల పని చేసేవారు, శిల్పులు, చర్మకారులు, తాపీ పనివారు, చీపురు తయారీదారులు, రజకులు, దుస్తులు కుట్టే దర్జీలు, చేపల వలలు తయారుచేసే వారు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న ఏ కులానికి సంబంధించిన వారైనా సరే, ఈ పథకానికి అర్హులని స్పష్టం చేశారు. పీఎం విశ్వకర్మ యోజన కింద దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని ఎంపిక చేసి నైపుణ్యం మెరుగుదల కోసం 5 రోజుల నైపుణ్యంలో అడ్వాన్స్ శిక్షణ అందించడం జరుగుతుందని,శిక్షణ కాలంలో రోజుకు రూ. 500ల చొప్పున స్టైఫండ్ చెల్లిస్తారని వివరించారు. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న ధృవీకరణ పత్రం, గుర్తింపు కార్డు జారీ చేయబడుతుందన్నారు. అంతే కాకుండా వృత్తి పరికరాలు సమకూర్చుకునేందుకు వీలుగా టూల్‌కిట్ కోసం 15 వేలు ఆర్థిక సహాయం అందిస్తారని తెలిపారు. లబ్దిదారులు నామమాత్రంగా కేవలం ఐదు శాతం వడ్డీపై రుణ సదుపాయం పొందవచ్చని సూచించారు. విశ్వకర్మలు తయారుచేసే వస్తువులకు సరైన మార్కెటింగ్ వసతి లభించేలా ఎంఎస్ఎంఈ కృషి చేస్తుందని అన్నారు. ఈ సదస్సులో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వి.బాబురావు, ఎంఎస్ఎంఈ అధికారులు శ్రీనివాస్‌రావు, బి. శ్రీధర్, జిల్లా డిఆర్‌డిఎ అధికారి యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, కార్మికశాఖాధికారి యాదగిరి, లీడ్ బ్యాంక్ అధికారి భాస్కర్, ఎస్‌బిఐ అధికారి ఎజిఎంఅనిల్‌కుమార్,యుబిఐ క్రెడిట్ అధికారి మురళీమోహన్, ఎపిజివిబి క్రెడిట్ అధికారిణి మెర్సీ, సిఎస్‌సి ఆపరేటర్లు, 662 మంది విశ్వకర్మలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్యారంటీల అమలుకు 2 లక్షల కోట్లు కావాలి

- 30% కూడా హామీలు అమలుకావు
- దేశం యువత మోడీ నాయకత్వం కోరుకుంటుంది
- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, పథకాల అమలు కేవలం కాగితాలకే పరిమితమవుతాయని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆమె పట్టణానికి చెందిన ప్రేమ్‌నగర్‌తో పాటు నర్వ మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు డికె అరుణ సమక్షంలో బిజెపిలో చేరారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు 100 శాతం అమలు కావాలంటే రెండు లక్షల కోట్ల బడ్జెట్ కావాలని కానీ మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ చూస్తే ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అర్థమవుతుందన్నారు. కనీసం 30 శాతం కూడా పథకాలు కూడా అమలు కావన్నారు. ఎన్నికల ముందు ప్రియాంక గాంధీ ప్రకటించిన నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు. గృహలక్ష్మి, 2 లక్షల రుణమాఫీ, నూతనంగా పెళ్లి అయిన వారికి తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు. ఇప్పుడే కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడో పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని మరి ఎండాకాలంలో ఎలా ఉంటుందో అని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో చాలా ప్రాజెక్టు పనులు పెండింగ్‌లో ఉన్నాయని

కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న డికె అరుణ

అవి పూర్తి చేయకుండా కొత్త ప్రాజెక్టుకు ఆమోదం తెలపడం ఏంటని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో లక్షలకోట్లు నీళ్లపాలు చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వాలు అక్రమాలు అవినీతి అంటూ చెప్పడానికి రెండు నెలలు గడిచిపోయిందన్నారు. దేశం మోడీ నాయకత్వాన్ని కోరుకుంటుందన్నారు. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ నియోజకవర్గ స్థానాల్లో అత్యధికంగా బిజెపి గెలుచుకుంటుందని ధీమావ్యక్తం చేశారు. పాలమూరులోని మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ 2, పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకుంటామన్నారు.కార్యక్రమంలో యువజన నాయకుడు కిరణ్‌కుమార్‌రెడ్డి, అచ్చుగట్ల అంజయ్య, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న నారా బ్రాహ్మణి

ఇటిక్యాల,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: అలంపూర్ పట్టణంలో వెలసిన ఐదవ శక్తిపీఠం జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని మంగళవారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కోడలు నారా బ్రాహ్మణి జోగులాంబ ఆలయాన్ని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు ఆలయ ఈఓ పురందర్‌కుమార్, ఛైర్మన్ చిన్నకృష్ణయ్య నాయుడు, ఆలయ అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అంతేకాక జోగులాంబ అమ్మవారి చిత్రపటాన్ని వారికి బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయ చరిత్రను ఆమెకు వివరించారు. అనంతరం టిడిపి అలంపూర్ నియోజకర్గ ఇంఛార్జి ఆంజనేయులు, పలువురు టిడిపి నాయకులు నారాబ్రాహ్మణిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో

ఆలయఈఓ పురంధర్‌కుమార్, ఛైర్మన్‌చిన్నకృష్ణయ్య నాయుడు, అలంపూర్ టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి ఆంజనేయులు, అర్చకులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బాధితులకు ఎల్ఓసి చెక్కులు అందజేత

వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: నియోజకవర్గం పరిధిలోని పలు మండలాల పరిధిలో పలు బాధితులకు మంజూరు అయిన ఎల్ఓసి చెక్కులను హైదరాబాద్‌లో ఎమ్మెల్యే మేఘారెడ్డి పంపిణీ చేశారు. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా గోపాల్‌పేట మండల కేంద్రానికి చెందిన సంజీవ్ కుమార్ కు 2 లక్షల 50 వేలు, ఖిల్లా గణపురం మండలం సల్కలాపురం గ్రామానికి చెందిన నాగేశ్వరమ్మ కు 1 లక్ష రూపాయలు, రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన భూసని అశోక్ కుమారుడు గౌతమ్‌కు ఉత్తమ వైద్య సేవలు అందించేందుకు రూ.60 వేలకు సంబంధించిన ఎల్ఓసి చెక్కులను వేరువేరుగా బాధితులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రమాదాల బారిన పడికొందరు,బాధితులకు ఉత్తమ వైద్య సేవలుఅందించేందుకు కావలసినఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం నుంచి అందించేందుకు తనవంతు సహకారాన్ని అందిస్తున్నామని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు ఎవరికి ఆర్థిక ఇబ్బందులు రాకుండా తాను చూసుకుం టామని మనోధైర్యాన్ని కల్పించారు.

ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

చిన్నంబావి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: మండల నూతనఎస్సైగా విధుల్లో చేరిన పబ్బతి రమేష్‌ను మండల పరిధిలోని పెద్దదగడ గ్రామంసర్పంచ్ సురెందర్‌సింగ్‌ఆధ్వర్యంలో ఎస్సై రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం గ్రామ పరిస్థితులపై, శాంతి భద్రతల విషయంపై చర్చించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పోచమోనిరమేష్ యాదవ్, కంచి కరుణాకర్, బొల్లుశ్రీనివాస్,పెరుమాళ్ల రోశన్న,పోచమోనిరాజు, నక్క నరసింహయాదవ్, ఆనంద్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు చేయూత

మహబూబ్‌నగర్,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: అనాథ పిల్లలకు అండగా నిలుస్తూ ఆడపిల్ల తనవంతు సహకారం అందించారు. మహబూబ్‌నగర్ మండల జడ్పీటిసి పుల్లూరు వెంకటేశ్వరమ్మరవిందర్‌రెడ్డి దంపతులు అనాథపిల్లలకు రూ.లక్ష ఆర్థికసాయం అందించారు.ఈ మేరకు లక్ష చెక్కును కలెక్టర్ రవినాయక్, జడ్పీ ఛైర్మన్ స్వర్ణమ్మ చేతుల మీదుగా రెడ్‌క్రాస్ వారికి అందజేశారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ రవినాయక్‌కుపుల్లూరు వెంకటేశ్వరమ్మ రవిందర్‌రెడ్డి దంపతులులక్ష రూపాయల చెక్కును అనాథ పిల్లల అవసరాల కోసం అందజేశారు. కలెక్టర్ వారిని అభినందించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ నటరాజ్, రెడ్‌క్రాస్ కమిటి సీనియర్ సభ్యులు అనంతరెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడి కేంద్రంలో రాజకీయ నాయకుని జన్మదిన వేడుకలు

అడ్డాకుల,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండల కేంద్రంలోని మూడవ అంగన్‌వాడి సెంటర్‌లో సోమవారం అడ్డాకుల మండల జడ్పీటిసి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి అంగన్‌వాడి సెంటర్ టీచర్ పారిజాత కేక్ కట్‌చేసి అంగన్‌వాడి బాల బాలికలకు, కార్యకర్తలకు కేక్ కట్‌చేసి తినిపించి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలో కొంతమంది అంగన్‌వాడి సూపర్‌వైజర్‌కు దీని విషయమై ఫిర్యాదు చేయగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి మాట్లాడుతూ అంగన్‌వాడి సెంటర్‌లో ఎలాంటి పార్టీ నాయకుల జన్మదిన వేడుకలను పార్టీ కార్యక్రమాలను గాని చేయరాదని ఐసిడిఎస్ అధికారిపై నివేదిక పంపించి పై అధికారి సూచన మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బిసిలకే పార్లమెంట్ టికెట్ కేటాయించాలి

● హన్వాడలో పోస్టర్ ఆవిష్కరణలో బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:మహబూబ్‌నగర్ పార్లమెంట్‌లో 65 శాతానికి పైగా బిసిలు ఉన్నాయని అన్ని ప్రధాన పార్టీల అభ్యర్థులు బిసిలకే ఎంపి టికెట్ కేటాయించాని బిసిసేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం హన్వాడ మం డల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో అడిగితే వచ్చేది శూన్యం.. పోరా డితేనే రాజ్యాధికారం గోడపత్రిక ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పార్లమెంటులో 65 శాతం పైగా బిసి ఓటర్లు ఉన్నారని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు బిసిలకే పార్లమెంట్ టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. 75 సంవత్సరాలుగా రాజకీయ అణచివేతకు గురవుతున్న బిసిలకు రాజ్యాధికారంలో వాటా దక్కకుండా అగ్రకుల నాయకులు కుట్ర పన్నుతున్నారని ఎన్ని కలు వచ్చినప్పుడు మాత్రమే వారికి బిసిలు గుర్తుకు వస్తారు తప్ప వారి బాగోగులు పట్టించుకునే నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. బిసిలకు సీటు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బిసిసేన అధ్యక్షుడు కృష్ణ, నాయకులు

కేటాయించిన పార్టీకి బిసిసేన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బిసిసేన నాయకులు నర్సింలు, రాజు, వెంకటేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

కొత్తకోట ఫిబ్రవరి13 ప్రభాతవార్త: కొత్తకోట మండలంలో రామకృష్ణపురం, ఉల్లెంకొండ గ్రామాలలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీ మండల అధ్యక్షుడు నాగరపు బీచుపల్లి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.నూతనంగా ఎన్నికైనవారిలో అధ్యక్షులు జి.నాగరాజు,ఉపాధ్యక్షులు యండి గఫూర్ , ప్రధానకార్యదర్శి యం.నరసింహ, సంయుక్తకార్యదర్శి విష్ణువర్ధన్ యం.భారతయ్య, గౌరవ సలహాదారులు మున్నూరు తిరుపతయ్య, కె.నారాయణ చారి, యండి మౌలా, యండి ఇస్మాయిల్, కిసాన్ సెల్ యం.వెంకటన్న, బీసీ సెల్ అధ్యక్షులు బి.నరసింహ, మైనార్టీ సెల్ యండి హమద్, ఉపాధ్యక్షుడు యండి. అబ్దుల్, మాలిక్,ఎస్సీ సెల్ అధ్యక్షులు సి.మొగులన్న ఉల్లెంకొండ గ్రామ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఈ.రామచంద్రయ్య, ప్రధానకార్యదర్శి తుకారం,కోశాధికారి నరేందర్,సలహాదారులు సురేశ్‌రెడ్డి,రఘు వీరారెడ్డి, రోషిరెడ్డిలను ఏకగ్రీవంగాఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలోమాజీ సింగిల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి,మాజీసర్పంచు శివరాములు, సంధ్యపాగ వెంకటేశ్, పసుపుల రమేశ్, ఎన్.రాజు కుమార్, విలేజ్ సోషల్ మీడియా ప్రవీణ్ కుమార్ రెడ్డి, బొందల ప్రశాంత్ రానా ఉన్నారు.

ఛలో నల్గొండ సభకు తరలిన వనపర్తి జిల్లా బిఆర్ఎస్ శ్రేణులు

వనపర్తి టౌన్ ఫిబ్రవరి13 ప్రభాతవార్త: తెలంగాణ రైతుల ప్రయోజనాలను ఢిల్లీకి తాకట్టు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఛలో నల్గొండ బహిరంగ సభకు పట్టణ బిఆర్ఎస్ శ్రేణులు నియోజకవర్గం నుండి మాజీ మంత్రివర్యులు నిరంజన్‌రెడ్డి నాయకత్వంలో భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు గట్ట యాదవ్ మాట్లాడుతూ 10 ఏండ్లు గా కెసిఆర్ ప్రాజెక్టుల హక్కులు కాపాడి రైతులకు న్యాయం చేశారని కానీ కాంగ్రెస్ వచ్చిన రెండు నెలల్లో కృష్ణా జలాల హక్కులు కృష్ణా రివర్ బోర్డుకు అప్పజెప్పి రైతులను నిలువునా మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని ఎండగట్టడానికి బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసిందని అన్నారు. నల్గొండ తరలిన వారిలో పి.రమేశ్ గౌడ్, మాణిక్యం, వాకిటి శ్రీధర్,కొళ్ల వెంకటేశ్,నందిమల్లఅశోక్ ధర్మానాయక్, గాధం పరంజ్యోతి, కంచెరవి,స్టార్ రహీమ్, మాధవ్ రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, నందిమల్ల రమేశ్, ఎండిగౌస్,చిట్యాలరాము, జోహెబ్, నిరంజన్, రాము, అనపటి రాము, జడ్పిటిసిలు,కౌన్సిలర్స్, సర్పంచులు, రైతు సమితి అధ్యక్షులు ఉన్నారు.

ఎస్సీ కార్యాలయంలో ఫిర్యాదు

అచ్చంపేట పట్టణ మార్కెట్ యార్డు చైర్మన్ బలుస అరుణ శ్రీనివాస్‌పై జరిగిన దానిని ఖండిస్తున్నాము : అర్యవైశ్య సంఘం సభ్యులు

వనపర్తి టౌన్‌ఫిబ్రవరి13 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా ఆర్యవైశ్య సంఘం సభ్యులము గోనూరు యాదగిరి ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ పత్ర్యేక ఆహ్వానితులు, నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ మార్కెట్ చైర్మన్ ఒక ఆదర్శవంతమైన ఆర్యవైశ్య మహిళ అయిన బలుస అరుణ శ్రీనివాస్‌పై దాడులు జరిపిన వ్యక్తులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండు చేస్తున్నాము. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు జరగకుండా చర్యలుతీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్యులు కోరుచున్నాం. మార్కెట్ యార్డులో రైతులకు ఏవేని సమస్యలు ఉన్నచో అధికారులు,ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలిగాని మహిళలపై భౌతికద

బిజెపి మండల అధ్యక్షుడిగా ఓంకార్‌యాదవ్

న్యాల్‌కల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా వడ్డి గ్రామానికి చెందిన ఓంకార్‌యాదవ్‌ను నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఉత్తర్వులు అందచేశారు. ఇంత వరకు మండల అధ్యక్ష బాధ్యతలు నిర్వహించిన అత్పూర్ గ్రామానికి చెందిన ఏక్‌నాథ్‌పాటిల్‌ను తప్పించి ఓంకార్‌యాదవ్‌కు పార్టీ అధిష్టానం అవకాశం కల్పించింది.కాగా ఓంకార్‌యాదవ్ విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్, ఏకల్ విద్యాలయ జిల్లా స్థాయి బాధ్యతలు నిర్వహించారు. మండల బాధ్యతలు అప్పగించిన పార్టీ జిల్లాఅధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు మల్లికార్జున్‌పాటిల్‌కు, సహకరించిన నియోజకవర్గ, మండల బాధ్యులకు ఓంకార్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఝరాసంగం మండల అధ్యక్షుడిగా బంటు విశ్వనాథ్...

ఝరాసంగం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ ఝరాసంగం మండల అధ్యక్షుడిగా బంటు విశ్వనాథ్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు సి.గోదావరి అంజిరెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులకు, అందుకు సహకరించిన జిల్లా, అసెంబ్లి, మండల, బూత్ నాయకులకు, కార్యకర్తలకు బంటు విశ్వనాథ్ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ పటిష్టతకు తన వంతు సహకారం అందిస్తానని బంటు విశ్వనాథ్ పేర్కొన్నారు.

సాయినగర్ కాలనీలో సిసి రోడ్డు పనులకు శ్రీకారం

సిసి రోడ్డు పనులకు భూమిపూజ చేసి ప్రారంభిస్తున్న పుష్పనగేష్

సంగారెడ్డి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని సాయినగర్‌కాలనీ రోడ్డునంబర్ 5 హైటెన్షన్ రోడ్డులో 45 రూ.లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ భూమిపూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పుష్పనగేష్ మాట్లాడుతూ రోడ్డు పనులు పూర్తయితే అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని వారికి ప్రయోజనం కలుగుతుందన్నారు. మూడు సంవత్సరాలు విజయవంతంగా బాధ్యతలు పూర్తిచేసుకున్న కార్పొరేటర్‌కు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, వెంకటేశ్వర్లు, యదిరెడ్డి, వీరాంజనేయులు, నాగిరెడ్డి, మాణయ్య, రాజు, పూజిత, లక్ష్మమ్మ, మల్లేష్, చాకలి నర్సింహా పాల్గొన్నారు.

చిన్నారులకు 'ఎ'విటమిన్ సిరప్

చిన్నారులకు ఎ విటమిన్ సిరఫ్ తాగిస్తున్న వైద్య సిబ్బంది

ఝరాసంగం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: మండల కేంద్రంలో 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పిహెచ్‌సి వైద్యురాలు రమ్య ఆదేశాల మేరకు ఎ విటమిన్ సిరఫ్‌ను వైద్య సిబ్బంది తాగించారు. ఎ విటమిన్ సిరఫ్ వినియోగంతో చిన్నారుల ఆరోగ్యం నిలకడగా ఉంటుందని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. కార్యక్రమంలో నర్సు శశికళ, ఆశ వర్కర్ చంద్రకళ, రేణుక, యందు బాయ్ తదితరులు ఉన్నారు.

దామోదర్ గెలుపుతో మొక్కు తీర్చుకున్న కౌన్సిలర్

అనుచరులతో కాలినడకన ఏడుపాయలకు చేరుకున్న కౌన్సిలర్ హరిక్రిష్ణగౌడ్

జోగిపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: అందోలు నియోజకవర్గం నుంచి దామోదర్ రాజనర్సింహ గెలిస్తే కాలినడకన ఏడుపాయలకు వస్తానని మొక్కుకున్న అందోలు మున్సిపల్ కౌన్సిలర్ హరిక్రిష్ణగౌడ్ మంగళవారం మొక్కును చెల్లించుకున్నారు. ఆయన తన అనుచరులతో మంగళవారం ఉదయం అందోలు నుంచి కాలినడకన బయలుదేరి ఏడుపాయలకు చేరుకొని, అక్కడ అమ్మవారి ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. దామోదర్ రాజనర్సింహ గెలవొందటంతోపాటుగా కేబినేట్‌లో ముఖ్యమైన మంత్రి పదవి దక్కటం చాలాసంతోషకరమని వారు ఆనందం వ్యక్తం చేశారు. కాగా కాలినడకన ఏడుపాయలకు వెళ్లినవారిలో రొయ్యల శ్రీను, పుర్ర శ్రీను, నాదులాపూర రమేష్, మ్యాతరి శ్రీను, జెల్ల భాగయ్య పాల్గొన్నారు.

వైభవోపేతంగా మార్కండేయ ఉత్సవాలు

మార్కండేయ దేవాలయంలో హోమం నిర్వహిస్తున్న దృశ్యం

రామాయంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : మార్కండేయ జయంతి ఉత్సవాలు అట్టహాసంగా సాగాయి. ఈ సందర్భంగా పద్మశాలీ మహిళలు, సంఘ సభ్యులు మార్కండేయ విగ్రహంతో శోభాయాత్ర చేపట్టారు. అలాగే మహిళలు కలశయాత్ర ఇక్కడి మహాంకాళి ఆలయం నుండి కదిలింది. కార్యక్రమంలో పద్మశాలిఅధ్యక్షుడు మద్దెల రమేష్, పాగాల బాల్‌నర్సయ్య, దేవాలయం చైర్మెన్ మద్దెల సత్యం, మహిళ చైర్మెన్ బల్ల కవిత, మద్దెల వాణి, యువజన విభాగం అధ్యక్షుడు మద్దెల సాగర్‌లు ఉన్నారు.

సిడిపివో ఉద్యోగానికి ఎంపికైన అలైక్య...

రామాయంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : ఇరవై నాలుగేళ్ల వయస్సులోనే ఉన్నత అధికారిని (సీడీపిఓ) ఉద్యోగం సాధించిన అలైక్యకు ఘన సన్మానం జరిగింది. రామాయంపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన మల్లేశం-మన్నెమ్మ కూతురు అలైక్యా పిజి పూర్తి చేసిన పిదప ఈ ఉద్యోగాన్ని సంపాదించింది. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన ఆమె పేదరికంలో మగ్గుతూ ప్రభుత్వ విద్యను అభ్యసించి ఇంతటి ఉన్న తాధికారిగా ఎదిగింది. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో సీడిపీఓ అలైక్యా మాట్లాడుతూ తాను ఎన్నో ఒడిదొడుకులు తట్టుకుని ఇంతటి స్థాయికి వచ్చానని చెప్పారు. కటుంబ ప్రోత్సాహమే నన్ను ఎదిగేలా చేసిందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, మాజీ ఎంపిటీసీ సిద్ధిరారెడ్డి, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారాం, భీమసేన, చేదల్ భాస్కర్‌లు పాల్గొన్నారు.

అలైక్యను సన్మానిస్తున్న దృశ్యం

మనూర్ నుంచి నల్గొండ సభకు తరలుతున్న బిఆర్ఎస్ నేతలు

ఝరాసంగం నుంచి నల్గొండ సభకు తరలుతున్న బిఆర్ఎస్ నేతలు

నాగల్‌గిద్ద నుంచి నల్గొండ సభకు తరలుతున్న బిఆర్ఎస్ నేతలు

నల్గొండ సభకు తరలిన బిఆర్ఎస్ నాయకులు

సంగారెడ్డి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: నల్గొండలో బిఆర్ఎస్ నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు జహీరాబాద్ మండలం నుంచి నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నేతృత్వంలో కృష్ణానది జలాల్లో తెలంగాణ హక్కుల పరిరక్షణకు చలో నల్గొండ నిర్వహిస్తున్న కార్యక్రమానికి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేసిఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ తరలివెళ్లారు. కార్యక్రమంలో ఎంపి టిసి సభ్యులు శంకర్, బస్వరాజ్, తాజా మాజీ సర్పంచ్‌లు చిన్న పటేల్, విజయ్, మండల బిసి సెల్ అధ్యక్షులు అమిత్‌కుమార్, నాయకులు జగదీష్, కిష్టయ్య, పెంటారెడ్డి, సతీష్, శ్రీకాంత్‌రెడ్డి, అభిషేక్ రెడ్డి, తాహెర్, వెంకట్‌రెడ్డి, పర్వేజ్ పాల్గొన్నారు.

మనూర్ నుంచి...

మనూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: కృష్ణా బేసిస్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డ్(కెఆర్ఎంబి) కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక విధానాలను ఖండిస్తూ నల్గొండలో నిర్వహించే భారీ బహిరంగ సభకు పార్టీ మండల అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్ ఆధ్వర్యంలో ఆయాగ్రామాల పార్టీశ్రేణులు మంగళవారం తరలివెళ్లారు. నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి సూచనల మేరకు పార్టీ శ్రేణులు ప్రత్యే కంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో పార్టీకి, కేసిఆర్‌కు, మహారెడ్డి భూపాల్‌రెడ్డికి అనుకూలంగా నినాదాలు చేస్తూ తరలివెళ్లారు. కార్యక్రమంలో నాయకులు, మాజీ సర్పంచ్‌లు పండరి, జనార్ధన్ రెడ్డి, నర్సింలు, సంజీవులు తదితరులు ఉన్నారు.

ఝరాసంగం నుంచి...

ఝరాసంగం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: నల్గొండలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించిన సభకు మండలంలోని ఆయా గ్రామాల బిఆర్ఎస్ నేతలు పెద్దసంఖ్యలో తరలి వెళ్లారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనం లో పార్టీ నాయకులు బిఆర్ఎస్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ సభకు తరలి వెళ్లారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాచ్నూర్ వెంక టేశం, సంతోష్‌పాటిల్, మాణిక్ ప్రభు పాటిల్, ఎజాజ్ బాబ, మల్లికార్జున్ పాటిల్, సోయల్ రాజు ఉన్నారు.

జహీరాబాద్ నుంచి నల్గొండ సభకు తరలుతున్న బిఆర్ఎస్ నేతలు

నాగల్‌గిద్ద నుంచి...

నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నేతలు మంగళవారం నాగల్‌గిద్ద నుంచి నల్గొండలో నిర్వహించే బిఆర్ఎస్ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. కృష్ణ జలాల హక్కుల పరిరక్షణ పేరిట నల్గొండలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నేతృత్వంతో జరిగే సభకు పార్టీ నాయకులు బిఆర్ఎస్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ సభకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనంలో తరలివెళ్లారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు రాజ్ రాథోడ్, ఎంపిపి ఉపాధ్యక్షులు పండరి యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు మేత్రి పండరి, నాయకులు నందు పాటిల్, అంజిరెడ్డి, శివరాజ్, విఠల్‌రావు పాటిల్, లక్ష్మణ్, జాదవ్ తదితరులు ఉన్నారు.



మాజీ ఎమ్మెల్యే మైనంపల్లిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

పార్టీకి కార్యకర్తలే వెన్నుముక

మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

రామాయంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఐకమత్యంలో మెలగాలని మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హన్మంతరావు సూచించారు. మంగళవారం స్థానిక రేణుకా ఎల్లమ్మదేవిఆ ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలతో మాట్లాడారు. కొన్ని గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు పరస్పరం ఫిర్యాదులు చేసుకుంటున్నారని, ఇది మంచి పద్ధతి కాదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని గ్రామాలకు చెందిన ఇరువర్గాల వారితో మాట్లాడి వారిని సముదాయించారు. అంతకు మందు ఆలయ నిర్వాహకులు పల్లె శ్రీనివాస్‌గౌడ్ హన్మంతరావును సన్మానించారు. ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులుపాల్గొని అమ్మవారికి ఓడిబియ్యం పోశారు. పీసీసీ కార్యదర్శి సుప్రభాత్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రామచందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు గంగా నరేందర్, పార్టీ పట్టణ శాఖ కార్యదర్శి అల్లాడి వెంకటేశ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో కొనసాగుతున్న పనులను వెంటనే పూర్తి చేయాలి

పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

నర్సాపూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: పట్టణంలో కొనసాగుతున్న పనులను వెంటనే పూర్తి చేయాలని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం 6, 7వ వార్డుల్లో నడుస్తున్న మురికి కాలువలు, డ్రైనేజీ తదితర పనులను ఆయన మున్సిఫల్ వైస్ చైర్మన్ ఎండి నహిమొద్దీన్ తో కలిసి ఈ వార్డుల్లో పర్యటించి నడుస్తున్న పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వార్డుల్లో కొనసాగుతున్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. అంతేగాక పనులను నాణ్యతగా ఉండెవిదంగా చూడాలని వారికి తెలియజేయడం జరిగింది. ఈసమయంలో మున్సిపల్ చైర్మన్, అశోక్‌గౌడ్, మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్ లతో పాటు కౌన్సిలర్ గొల్ల రుక్మమ్మ, ఫైసల్‌బాయి, సరోష్,నాగభూషణం, ఫేజాన్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ బహిరంగ సభకు తరలిన నాయకులు

నర్సాపూర్, ఫిబ్రవరి 13.ప్రభాతవార్త: నల్గొండ జిల్లాలో జరిగె బిఆర్ఎస్ పార్టీ భహిరంగ సభకు నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ అద్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు బారీ సంఖ్యలో తరిలి వెళ్ళడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు వారి వారికి కేటాయించిన వాహనాల్లో బయలుదేరి వెళ్ళారు ఈ సందర్భంగా మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ అబివృద్ధి కోసం ఎన్నో అభివృద్ధికార్యక్రమాలు, మరెన్నో ప్రజా సంక్షేమ పథకాలు చేపట్టిన మాజీ ముక్యమంత్రి కెసిఆర్ జలసాధనలో బాగంగా నల్గొండ జిల్లా లో భారీ భహిరంగ సభకు ఆయన రానున్నట్లు తెలిపారు. ఈ జలసాధన ఉధ్యమం ఈరోజు నుండి ప్రారంభమవుతుందని జలసాధన సాధించే వరకు బిఆర్ఎస్ అధినేత మాజీ సిఎం కెసిఆర్ వెంట ఉండి పోరాడుతామని ఆయన తెలిపారు.ఈ మేరకు నల్గొండ భహిరంగ సభకు నర్సాపూర్ నుండి బారీగా బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తరలివెళుతున్నందులకు ఈ సందర్భగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తో పాటు బిఆర్ఎస్ పట్టణ అద్యక్షులు పంబళ్ళ బిక్షపతి,పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, కౌన్సిలర్ పంబళ్ళ రాంచందర్,కుమ్మరి నాగేశ్, ఆంజనేయులుగౌడ్, శివగౌడ్,కృష్ణ,నర్సింలు, రాజు,నాగభూషణం, సైఫ్ అలీ తదితర నాయకులు, కార్యకర్తలు నల్గొండ కు తరిలి వెళ్ళిన వారిలో ఉన్నారు.

నల్గొండ బహిరంగ సభకు తరిలి వెళుతున్న బిఆర్ఎస్ నాయకులు

మాట్లాడుతున్న రామాయంపేట సీఐ వెంకటేష్

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన అవసరం

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త: రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన అవసరం రామాయంపేట సీఐ వెంకటేష్ సూచించారు. మంగళవారం చిన్నశంకరంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు కచ్చితంగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ తిసుకొని వాహనాలను నడపాలన్నారు. ద్విచక్రవాహనాలపై ప్రయాణించెటప్పుడు హెల్మెట్ ధరించాలని తెలిపారు. టీనేజిలో విద్యార్థులు ఉత్సాహంతో వాహనాలను నడిపితే ప్రమాదంతో అంగవైకల్యంతో బాధ పడాల్సి వస్తుందన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ వాహనాలను నడపాలని సూచించారు. విద్యార్థులు ఆడవారి పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలని, ఇబ్బందులకు గురిచేస్తే మీ జీవితం జైలు పాలవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ నారాయణ, కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్ర, పోలీసులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

కంటి చూపు మెరుగ్గా ఉండాలంటే టీకా తప్పనిసరి

పిల్లలకు విటమిన్-ఎ టీకాను వేస్తున్న వైద్యాధికారి సాయి సింధూ

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త: పిల్లల కంటి చూపు మెరుగ్గా ఉండాలంటే టీకాను వేయించాలని మండల వైద్యాధికారి సాయిసింధూ తెలిపారు. మంగళవారం పట్టణంలోని అంగన్‌వాడి కేంద్రంలోని విటమిన్-ఏ టీకాలను వేసి మాట్లాడారు. పౌష్టిక ఆహారాన్ని సేవించడం వల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతందన్నారు. 5 సంవత్సరాలలోపుపిల్లలకు కంటి సమస్యలు రాకుండా విటమిన్-ఎ టీకాను అందిస్తున్నామన్నారు. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామాలలో పిల్లలను గుర్తించి ఈ టీకాను వేయనున్నట్లు ఆమె తెలిపారు.

ఆగ్నిప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

హత్నూర ఫిబ్రవరి 13: ప్రభాతవార్త: అగ్నిప్రమాద బాదితులను ప్రభుత్వం ఆదుకోవాలని బిఎస్పీ మెదక్‌జిల్లా అధ్యక్షులు కుతాడి నర్సింలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హత్నూర మండలం మాదారం గ్రామానికి వెళ్లి అగ్నిప్రమాద బాధితులను పరామర్శించారు.ఘటన దురదృష్టకరమని అన్నారు. బాదితులు కట్టుబట్టలతో మిగిలారని వారికి తక్షణ ఆర్థిక సహాయంగా 5లక్షలు నగదుతో పాటు, ఇల్లు నిర్మాణంకు ఐదులక్షలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్యాస్‌సిలిండర్‌పేలి పూరిల్లి దగ్ధం అయిన తీరును తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాలలో గ్యాస్‌సిలిండర్ ప్రమాదాలు నివారణకు ఆవగాహణ కార్యాక్రమాలు నిర్వహించాలని సూచించారు. బిఎస్పీ అధ్యక్షులు నర్సింలుతోపాటు నియోజకవర్గం అధ్యక్షులు జనార్దన్‌గౌడ్, నాయకులు శాంతకుమార్, శ్రీధర్, పవన్ కళ్యాణ్, పవన్‌కుమార్, రవిగౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాదితులను పరామర్శిస్తున్న బిఎస్పీ నాయకులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

జోగిపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని అన్నాసాగర్ సమీపంలో మంగళవారం సాయంత్రం జరిగింది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లాదుర్గం మండలం ముస్లాపూర్ గ్రామానికి చెందిన నాగిని లక్ష్మయ్య జోగిపేట మీదుగా ముస్లాపూర్‌కు వెళ్తుండగా అన్నాసాగర్ సమీపంలో ఎదురుగా వస్తున్న బస్సుఢీ కొట్టడంతో, బైకుపై వెళ్తున్న లక్ష్మయ్యకు కాలు విరగటంతోపాటుగా తలకు తీవ్రగాయలయ్యాయి. కాగా అతనిని వెంటనే జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స చేసి సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు జోగిపేట ఎస్ఐ అరున్‌కుమార్ తెలపారు.

వార్షిక ఉత్సవాలకు ముస్తాబైన అయ్యప్పస్వామి దేవాలయం

నేటినుండి అయ్యప్పస్వామి దేవాలయం దశమ వార్షికోత్సవాలు

రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : నేడు వసంతపంచమి 14వ తేది బుధవారం నుండి, రథసప్తమి 16వ తేది శుక్రవారం వరకు రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 44వ జాతీయ రహదారిపై వెలసిన శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం దశమ వార్షికోత్సవాలు ప్రారంభం కానున్నాయి. వేద పండితులు ధర్మారం రాజు పంతులు ఆధ్వర్యంలో, ఆలయ పూజారులు కపిల్‌శర్మ, అమిత్‌శర్మల పర్యవేక్షణలో ఈ పూజా కార్యక్రమాలు జరగనున్నట్లు ఆలయ గురుస్వామి, మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ తెలిపారు. తేది 14.2.24 మాఘ శుద్ధ పంచమి బుధవారము రోజున ఉదయం 6 గంటలకు శాంతిపాఠం, గణపతిపూజ, స్వస్తివాచనం, ఋత్విగ్వరణము, సర్వతోభద్ర మండలప పూజలు, హోమాలు, మాలమంత్ర హవనాలు, మధ్యాహ్నం 12.05 గంటలకు ధ్వజస్తంభ యంత్రప్రతిష్ట, సాయంత్రం 6 గంటలకు ప్రదోషకాల మండప పూజలు, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ. తేది 15.2.24 మాఘ శుద్ధ షష్టి గురువారము రోజున ఉదయం 8 గంటలకు ప్రాతఃకాల మండపపూజలు, ఆవాహిత దేవతా హోమాలు, మూలమంత్ర హవనాలు, సాయంత్రం 6 గంటలకు ప్రదోషకాల మండపపూజలు, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాదవితరణ. తేది 16.2.24 మాఘ శుద్ధ సప్తమి శుక్రవారం రోజున ఉదయం 7 గంటలకు ప్రాతఃకాల మండప పూజలు, హవనాలు, అరుణాపారాయణము, 108 కళశాలచే దేవతామూర్తులకు అభిషేకం, దిన్బలి, మహదాశీర్వాదం, ఆవాహిత దేవతా ఉద్వాసన, తీర్థప్రసాద వితరణ తో ముగుస్తుందని వివరించారు. కార్యక్రమాలు నిర్వహించే మూడు రోజుల పాటు ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

పత్తి కొనుగోలులో అధికారుల చేతివాటం

దళారుల ఇష్టారాజ్యం

కంగ్టి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎన్కెమూరి పత్తి కాటన్‌మిల్‌లో సీసీఐ కోనుగోలు కేంద్రంలో యాజమాని రామకృష్ణ, సిబ్బంది మోహన్, ఇంఛార్జి సుభాని, రఫి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రజలు కాటన్‌మిల్ ముందు తమ గోడును వెళ్లబోసుకున్నారు. రైతులకు ప్రభుత్వం అందుబాటులో ఉండి మద్దతు ధర చెల్లించాలని చెప్పినా కంగ్టినమండలంలో పత్తి కాటన్ మిల్‌ల యజమానులు తమ చేతి వాటం చూపిస్తున్నారు. పత్తి కొనుగోలు చేసే ధర్మా ఖాట తూకంలో యాజమాన్యం చేతి వాటం, ప్రైవేట్ వ్యక్తులే ఇష్టారాజ్యంగా ప్రదర్శిస్తున్నారని మంగళవారం కాటన్‌మిల్ ముందు రైతులు ఎవరికి ఫిర్యాదు చేయాలో అర్థంకాని పరిస్థితి నెలకొందన్నారు.గతంలో పత్తి కొనుగోలు కేంద్రంలో రైతులకు క్వింటాలుకు రూ.7020 ఉండగా పత్తి మోచర్‌ను 18శాతం ఉండగా ఒక నెల నుంచి దానికి రూ.60920కి తగ్గించారు. క్వింటాలుకు సుమారుగా రూ.100 తక్కువగా బిల్లులు చేయడంతో తాము తీవ్రంగా నష్టపో వాల్సి వస్తోందన్నారు. సీసీఐ మోచర్, సుభాని, రఫి, మోహన్‌లు తమ ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని వీరిపై కలెక్టరు చర్యలు తీసుకుని న్యాయం జరిగేలా చూడాలని కంగ్టి మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

నేడు సిద్ధివినాయక ఆలయంలో అక్షరాభ్యాసం

న్యాల్‌కల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: అక్షర స్వరూపిణి సర్వసతి మాత జయంతిని పురస్కరించుకుని బుధవారం నిర్వహించే వసంతి పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని రేజింతల్ గ్రామ శివారులోని స్వయంభూవు సిద్ధివినాయక ఆలయంలో చిన్నారులకు అక్షరభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు పేర్కొన్నారు. ఉదయం 9.32 నిమిషాలకు ఆలయంలో పూజలు నిర్వహించి చిన్నారులకు అక్షరభ్యాసం చేయించడం జరగుతుందన్నారు.చిన్నారులకు పలకలు, బలపం, పూజా సామాగ్రిని దేవస్థానం తరఫున అందించడం జరగుతుందని పేర్కొన్నారు. ప్రథమ పూజలందుకునే పార్వతీ దేవి తనయుడు విజ్ఞేశ్వరుడి సన్నిదిలో జ్ఞానాన్ని ప్రసాదించే సరస్వతి మాతలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటి నిర్వాహకులు పేర్కొన్నారు.

టేక్మాల్‌లో హజరత్ షాహిద్ దర్గా ఉర్స్ ఉత్సవాలు

టేక్మాల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: నేడు(బుధవారం) టేక్మాల్‌లో హజరత్ షాహిద్ దర్గా ఉర్స్ ఉత్సవాలు పీంఠాధిపతి సయ్యద్‌షా అహ్మద్ నూరుల్లా హసేని ఖాద్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భగవంతుని దృష్టిలో మానవులు అందరూ సమానులే అని ఆయన చాటి చెప్పారన్నారు. ఈనెల 13,14,15వ తేదీల్లో టేక్మాల్ దర్గా ఆశ్రమంలో ఉత్సవాలు జరుగుతాయన్నారు. ఉత్సవాలను పురస్కరించుకొని దర్గాను విద్యుత్ కాంతులతో అలంకరించారు.ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని నాయకులు మజర్, సలీం కోరారు.

మండల నూతన ఎంపీడీవోగా జగదీశ్వర్ చారి

**చిన్నశంకరంపేట, ఫిబ్